శ్రీహరి శతకము

13354

శ్రీరస్తు.

# శ్రీ హరిశతకము.

ఇది

గుంటూరు డిస్ట్రిక్టు బాపట్ల పురనివాసియగు

బాపట్ల వెంకటప్పయ్య కవిచే

ఏకపుత్ర మరణ దుఃఖావసరమున

అశుధారగా చెప్పబడి

శ్రీ భారతీ విలాస ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రచురింపబడెను.

బాపట్ల.

1909

శ్రీరస్తు.



# శ్రీ హరి శతకము.

చ. కవులకు నాకు నెప్పుడును గల్గదు మైత్రి ధరిత్రిలోన శ్రీ
ధవుని కృపా కటాక్షమున ధాతసతిం స్తుతిజేసి యెప్పు డీ
చెవులతో విన్న మాటలను జేర్చితి పద్యములందు వాటిలో
వివరణ లున్న చూపరులె శ్రద్ధతో దిద్దగఁగోరి శ్రీహరి 1

ఉ. ఓ జనులార నే నిపుడు వ్రాక్కడ మారొక కంట జూచెడి
నా జననంబు వ్యర్థమగు నాశన సూచన గల్గెగాన మీ
శే జననీ జననంబు లిక యిప్పుడి లోపల నాకు మృత్యువే
రోజున సంభవించిన జరూరుగ బంపుడు జూతు శ్రీహరి 2

మ. పటిమోపేత విశుద్ధకీర్తి విలస ద్బాపట్ల వంశోద్ధ వేం
కటరాయాఖ్యుని జేష్టపుత్రునకు యంగవ్యాందు జన్మించి వు
ద్భట తేజోగుణమూర్తియై మెలగు శ్రీబాపట్ల నరసింహయ్యని
న్నటుమాయంబుగ జంప నీకుతగునా మాముందుగా శ్రీహరి 3

ఉ. శాంతుని సత్యవంతుసిని శాకరతుల్య మ ఖాగపిర నసం
భ్రాంతి పరోపకారమున బాల్యదశం బెఱిల్లు వాని దు
ర్దాంత విషూచిజాడ్య వశతం గృశమైన తిన తల్లిదండ్రి క
త్యంత విషాదమివ్వ నహహా దివి కేగగబంపు శ్రీహరి 4

ఉ. ఓ నరసింహ్వా నాయన సుతోకులదీపక నా సుఖంబు నీ
తో నశియించె నేనిక నధోగతి పాలయిపోతి నైన నీ
యానన మెట్లుజూతు పదియారవవన్నె పసిండి మించు నీ
మే నటుబంపి నా బ్రతుకు మేడి ఫలంబును జేసె శ్రీహరి 5

ఉ. పాపపు రోగమేడ నిను ప్రాభవ హీనునిజేసి చంపగా
దాపరమాయెతండ్రి బహుద్రవ్యము వైద్యులు యౌషధంబులే
రూపును మాపినం భయమెసంగక నీదు సుఖంబుకే సదా
కాపురమెల్లనూడ్చి నయకాలపు మృత్యువు నంపె శ్రీహరి 6

ఉ నీవు గతించినావనెడి నెంజలి యొక్కటె గాదు తండ్రి మా
చేవయు జచ్చె వస్తువులు చెంబును బట్టలు చోరు లెత్తుకన్
పోవుటె గాదు తండ్రి సరిపోయెను వంశము నేటితోడ నా
నావిధ కీర్తిముల్ దొడర నాయన పత్తులజేసె శ్రీహరి 7

చ. కృశుడవగ నన్న మెట్లు గలుగుం కుతికెండిన గొంతులో జలం
బిడుటకు దిక్కులేదు మరి యెట్టిసుఖంబులు లేకపోయినం
కొడుక యటంచు నేడ్వ విధిగూర్చెను నాముల లాటమందు యీ
పుడమినిపుట్టి వ్యర్థమయిపోతిని నాగతియేమి శ్రీహరి 8

ఉ. నందన నీవు బుట్టిన దినంబున నుండియు నేటిదాక నా
నందము యెంతొ దానికి ననంత విషాదము గల్గె నక్కటా
ముందుకు వత్తునంచు బహు ముచ్చట జెందిన తల్లిదండ్రి కిం
కెందుకు జీవితంబు మము యెందుకు కానవురోరి శ్రీహరి 9

చ. పుడమిలో నిన్ను జెట్టుకుని భోగము లందగగోరుచున్న యీ
బహుళుల కేలజూపి నినుబాపెనో యీవిధియో కుమార యీ
కడలి దరింపలేము యిక కన్నుల గానగరాపటోయి మా
వాడ లికగాల్పువారెవరు వాకనిజాపితవీవు శ్రీహరి 10

ఉ. హా పరమేశ పుత్రమరణాగత దుఃఖదవాగ్ని దాడికిన్
నోపక నీను పాప్రునకు నొప్పితి నార్పు కృపారసంబుచే
రేపని యెంచబోకు చెలరేగ దహించును శేషమంత మా
పాపము లింకయున్న మరుభూమున దీర్చెదనయ్య శ్రీహరి 11

చ భరమగు పుత్రశోక బహు భానలమిం యుదరార్ణవంబులో
జొరబడి కాల్పజొచ్చె నిక జోక్యము నీవు వహించకున్న మా
నరములు యస్తిమాంసమును నాశముజేసినమీద మంచియే
కరణిని గల్గజేసెదవు కారణ మింతకుకర్మ శ్రీహరి 12

ఉ. చాలు యికేల బాధ పడజాలను జాలముశేయ కోర్కె స
ద్బాలకునిచ్చి మా కులము పాలన సేయుము సేగియుంచు నా
జోలి దలంపకున్న భువి జోగిని జంగముగాను మాను యీ
కాల ముపేక్షసేయదగు కాలమె నీదయనేలు శ్రీహరి 13

ఉ. పుట్టినదాది కష్టములె బొందితిగాని సుఖం బెరుంగ యీకా
పట్టున నీ సహాయ మొకభంగి లభించి తెతెప్ప వంశమా
మట్టిలోజేరు చిహ్నలను మానము పోయియుపులేసియట్లు నా
కిట్టి విపద్దశల్ దొలగ నేదియొ వేగ మొనర్పు శ్రీహరి 14

చ. శరణని వచ్చినట్టి బలు శత్రువునైనను గాతువంచు నే
మొరలిడ జూడవైతి విధి మోసము కాదొ యదండలంపునీ
బిరుదుకు హానివొచ్చె నొక బిచ్చము పెట్టియు బోర్ల దోయగా
సరసము కాద మాటొకటి శాశ్వతమై యిలనుండు శ్రీహరి 15

చ. కలదు ధరిత్రియందు యుపకారికి బల్ యుపకారమూను వా
రలె బహు నేర్పరుల్ యనగ వ్రాసిన సూనుమతీపరిబంధనుం
బలునపకారినే గనుక బాధ సహించి మహోపకారముం
సలుపగ రాదనీతి నరజన్మకు మాత్రము. లేదె శ్రీహరి 16

ఉ. కట్టితి వేల చేత నొక కంకణ మూర్తుల బ్రోతునంచు నా
పుట్టిని నుంచ నేనటర భూమిలో మంచి ప్రతిష్టగల్గెనిక్
తిట్టిన లాభమేమి పరదేశిని నావలె దిక్కులేదుపో
మట్టిక మాన్పలేననుము మాతిదివిలాసముగాదు శ్రీహరి 17

ఉ. భావపురంబు మాశికను ప్రాప్తము దీర్చితుమయ్య ముందు నే
చావును చత్తుగాని నపచారము లెప్పుడు చేసినాను రా
రా వచియించు చేసిన బిరాన హరింతురె వంశమెల్ల నీ
వే వివరించి చెప్పనపి వేక వివేకుల దేల్చి శ్రీహరి 18

ఉ. మేదినిలో సుఖించుటకు మీదయ గావలె లేక మాత్న సం
పాదన మెట్లు జేసెదను పాపుడటంచును నెంచబోకు దా
ఘోరదగ కష్టకాలము నమోస్తు యటంచును దోసిలొగ్గితిక్
కాదనబోకు నీ దయకు కాచుకనుంటిని జూడు శ్రీహరి 19

ఉ. చేయుదలంచినంతపని జేసితి వింకను నేమి జేసిన
న్యాయము నాదు కిల్బిషము పాలను ముంచుము నీళ్ల ముంచు నీ
వే యిక దిక్కు మాకు పదివేల విధంబుల నిన్ను మాన న
న్యాయముగా మదన్వయము నాశమునొంచును నిల్పు శ్రీహరి 20

ఉ. కాపురుషుండనంచు బహు కష్టము బెట్టితి వింకనైన యీ
యాపద బాప మీకు విన నన్యులే రిహమందు గాంచితిక్
వో పరమేశ నీ వశము వొక్కడ దిక్కిక లేదు యొక్కడక్
నాపని నిన్ను కాయు మజ నమ్మితి జేయుము వేగ శ్రీహరి 21

ఉ. మొక్కితి దుఃఖవార్ధిబడి మోక్షమొసంగెదా యన్వయంబుకే
దిక్కును గల్గజేసెదవొ దీనుడ నౌటను రెండొసంగెదో
చిక్కితి నీదు చేతిలో విశేషము కోరిన వాడగాను నా
మక్కువదీర్చలేవ నరమానుడు దల్చెడు నిన్ను శ్రీహరి 22

ఉ. పాపుల నెందఱిం భువిని పాలన జేసితి వంటి కన్న నే
పాపుడ వంశనాశనుడ పాలన సేయుము భక్తపాలనా
యీ పని నీవు తప్పు మఱి యెవ్వరు జేయగలండు నాదు వి
జ్ఞాపన త్రోసివేసినను ఖండిన వంశము నిల్వ శ్రీహరి 23

చ. తనయుని కేడ్వ నాదు తలిదండ్రుల కేడ్వను దార కేడ్వ నా
తనువున కేడ్వ కాలమునకు తమ్ముల కేడ్వనుగాని వంశ నా
శనము దలంచి యేడ్చెద నసాధ్యము గాదది మీరు నిల్పి నా
తనువు దొలంగ జేసి తమ తావున జేర్చుము నన్ను శ్రీహరి 24

ఉ. హా యిది యేకపుత్రవిషయంబని తాము గ్రహించలేక న
న్యాయము కల్గజేసితిరొ నా నొసటిపై విధి వ్రాసియుంటిరో
బాయక నా దీనతప్పు నిక పాపచయంబు మరొకరీతి యే
మాయయొ నీకె తెల్లము సమస్తము నర్పణజేస్తి శ్రీహరి 25

ఉ. నిన్నననేల పాపములు నేనొకకొన్ని యొనర్చినందునన్
పున్నమచందమామ సరిబోలెడి పుత్రుని బ్రింగినావు లే
కున్నను కాలు పెట్టుటకు ఖండమునె సందడమాత్రమైనపో
వన్నన కోరినానిక సమాకిక యెవ్వడు మేలు శ్రీహరి 26

ఉ అప్పులకూటి కాపురము యైనను తిప్పలె కోర్చి పుత్రుడే
మప్పు దొలంగజేయునని మోదముతో సతి కేను జెప్పగా
గొప్ప విపత్తు వచ్చి సుకగొట్టితి వేటికి నోటదైవమా
యప్పురిలోన దిక్కెవరు యీగతి జేసిననీవె శ్రీహరి 27

చ. శిశువుకు నిండుయన్నమును కంటికి నిద్దురమాని యిద్ద రీ
బసుతిని కొత్తుగా బెనిచి భూమిని దున్నుక జీవనంబునే
గడపుచు విద్యనేర్పి కడగాళ్ళిక కొద్దిలో దీరునంచు నీ
యెడ భయభక్తితో నడుప నీగతి సంభవమాయె శ్రీహరి 28

చ. అతులవిభూతి కెంపొదవు నా బలిదైత్యుని జెట్టిరూపునం
చతురత గట్టివేసితివి శక్రునకై కుటిలస్వభావనిం
సతతము నెట్లుగొల్చిరొకొ సాధులు బాధలు దీర్తువంచు నీ
మతి యతిసున్నితంబు పరమాత్మున కిట్టిదెబుద్ధి శ్రీహరి 29

చ. కలదుధరిత్రి భీకరుపకారము సేయుట పెద్దలందు నీ
తల నదిబ్రాయలేనటర తామరచూలి కుమారుడయ్యె యీ
మొలికత లేలబెట్టెనవు మేదినివంశము నాదికల్పు నీ
చలనము కాలయాపనము సల్పుచు నెమ్మదినుందు శ్రీహరి 30

ఉ. పాపపుదైవ మొంతిపొరపాటొనరించెను నిన్ను నమ్మ యె
ట్లోపును రూపనామక్రియలొక్కటి లేకను లోకమంత నా
రూపని మోసబుచ్చి నిజరూపము జూపక భక్తకోటికిం
పాపని జెప్పుకుందువట ప్రాజ్ఞునకిట్టిదెబుద్ధి శ్రీహరి 31

ఉ. ఏమిర భావదేవ మము నేచెదవేటికి దాసువై రమా
నామము మాసిపోదువని నన్ను శపించిన తల్లి వాక్యమా
నీమముతోడ నిన్నెపుడు నేను స్మరించెడి భక్తిదోషమో
కామసమానసుందర వికాసతనుం సుతుజాడ శ్రీహరి 32

ఉ. మేమొక పాపసంచయము మేదిని చేసిన కోసివేయక
యేమిటికయ్యె యింతపని యిప్పుడొనర్చుట నాకుతోచదో
స్వామి యిదేమిమాయొ పొరపాటున యాకరిణీకనందనుం
డేమని వ్రాసినాడొ సవరించుము లెక్కలొతప్పు శ్రీహరి 32

ఉ. మేనపుత్రవిగ్ర మాశిరముమీదను బెట్టిన నెల్లకొల్లగా
ధారుణి రాజ్యమంత సతతంబును యేలుమటన్న కోరనే
కోరిన చిన్నికోర్కె నొనగూర్చితె నన్నియు నిచ్చినట్లుగా
శ్రీరమణీమనోహర వశించెద పాప్తముయెట్లొ శ్రీహరి 3,

చ. అదయుఁడవై తిలేని పరమాత్ముఁడవంచు దలంచుకొట్లు నా
మది బహుదోసకారితో మానదు నీపయిభక్తి యుక్తిచే
పనుకొటునిల్చు వేరొకని కోర్కెతో దెచ్చిన కోసఁద్దు నీ
హృదయము వక్కలించుట సహించక కోరితిసిన్న శ్రీహరి 35

ఉ. ఎట్టికిరాతుఁడైన దయనేలును రక్షణగోరి దండముం
బెట్టిననట్లుగాదె నతిప్రీతితో బెంచిన దబ్బప్రాణముం
బెట్టియునీకు కానుక నవీనమొగోరితిమందు సత్కృపం
బెట్టుము పుత్రభిక్ష మదిబెట్టుము నా మొరనేడు శ్రీహరి 36

చ. మనసున వాక్కునం క్రియల మానవసంతతి కందవంచు ని
న్ననయము వేదముల్ దెలుప నార్యులు మెట్లునుతించిరో సదా
వినుట కసహ్యమయ్యె సువివేకుల కొల్లగమోసమిచ్చినా
వనెడి జనాపవాదు తగదైనను నేనుభజింతు శ్రీహరి 37

ఉ. తిట్టికిఁ బడ్డఁ మండిపరదేవతవంచు సరింగి యిప్పుడీ
పెట్టిన బాధచాలు నతిప్రీతి వహిల్లు వరంబులిమ్ము నే
పట్టినకొమ్మ చింతపడ ప్రాణముపోదిక తాళరాదు యే
మెట్టున కేడ తాపముతో సమృద్ధిగ నిచ్చుటకీవె శ్రీహరి 38

చ. తనయులులేక యూధశర ధావనిభర్త క్రితుపుత్త్రియత్నతం
గనినిను పుత్త్రిగా ననెడి గ్రంథనిదానమునమ్మి మాదు జీ
వనములు నీకునర్పణ దివాకరచంద్రులు సాక్షి నూరు యే
శ్మనగల పుత్త్రునిమ్ము పగమానుము నాగముమాను శ్రీహరి 39

చ. మునని ను యిప్పటికి మోదపడంగను చింతచేత నా
నఁవిడు నీవెచూడుము యనాదిగవచ్చెడి యన్వయంబుకే
యసలుకు మోసమాయె సదుపైసను పండనికాలమాయె దుర్
వ్యసనము లంకురించు యికనైననునీదయజూపు శ్రీహరి 40

ఉ. రాతిని నాతిజేసిన బిరాన ఖరాదుల సంహరించినన్
కోతికి మోక్షమిచ్చినను ఘోరరణంబున రావణాదులన్
ప్రేతపురంబుబంప నొకపెద్దయె నద్ధరిగానకేమ్ము మ
మిత్రతరి నుద్ధరించ నదిసేయక నంటికిపెద్ద శ్రీహరి 41

ఉ ఏటికినొంగడంచు నను నీగతిజేసిన సంతవాత్రికే
వారిజనాభ లొంగను శిఫాయిని పోరెద శక్తికొద్దియు
వ్వారికి నేదిమందో సదుపాయము భక్తికి యుక్తి వేరు నా
పై రణమేల మొండిబలవంతుడు రాజునకంటె శ్రీహరి 42

ఉ. మేదిని నేరికేని యపమృత్యువు గల్గుట కద్దుగాని నా
మాదిరి లేదు నెచ్చటను మా వొక పుత్రుడు బోయె దారిలో
మోదిరి శోకలొచ్చిపడి మూలబడుండగ వ్రాసెబ్రహ్మ యీ
వేదన లెట్లు నీగె టనభీష్టములివ్వక పోతె శ్రీహరి 43

ఉ. నిత్యము నీదు నామములు నే స్మరియించిన హేతువే సుతుం
మృత్యువుపాలు జేసెనని మేదినిలో దురువాదు గల్గెయీ
సత్యము నీకె తెల్లము ననాధ్యప్రచర్యలుగాన మున్నెమే
కృత్యము యెట్లు జేసినను కీర్తివంశము నిల్పు శ్రీహరి 44

చ. అవయవ పుష్టిగల్గినను యాత్మజుడొక్కడు లేని హేతువే
యెవరిని బిల్చినం బలుక రేమిగతో నిక వార్ధకంబులో
లవము సహాయ మెట్లో బహుళంపటజెందిన శించునప్పు డీ
శవముల నీడ్చువారెవరు శాంతి యెమూకు నశించె భూమిలో
శివశివ కండ్లు కాళ్లు వృధజెందక ముందె వధించు శ్రీహరి 45

ఉ అక్కమె భార్యగాను సుతుడాసరసించవచ్చె నిజన్మజన్మకుం
నిక్కముగానొసంగుమున నింద్యచరిత్రులు వాళ్లవల్ల నే

పక్కనుకీర్తినాకుపర దారసుతాదుల నియ్యకొంకు నే
మొక్కితిదీనభావమున మోదముగావరమిమ్ము శ్రీహరి 46

ఉ. పుండరికాక్షమాకికను భాగ్యము లేదని జెప్ప నాశతో
నుండినలాభమేమి పోకయూరును పేరును లేకయుండినం
కండలశాశ్వతంబు యమకాండపరంపరలొచ్చు యెప్పుడో
పండముపాపసంచయ విదారణమైననొనర్చు శ్రీహరి 47

ఉ. కానకగన్న మొక్క సతిగందని జూడక మృత్యుదేవతక్
ప్రాణికతోడఁబంపి యిరుమూడవయేటనె జంపి వేరుగా
మానవుడెవ్వడింక నినుమానసమందు దలంచునమ్మ నీ
చేనపకారమొందె స్తుతిజేసెడి సేవనజూపు శ్రీహరి 48

ఉ. ఏకుతరాలవారిచట యేడుతరంబులవారలావలం
ఘోడునయేడ్చుచుండ నొకగొప్పసుకార్యమెయంచు యెందునే
గోడునెరుంగనింసుతుని గొబ్బునద్రుంచతిలోదకంబుక:
ల్లాడినపితృకోటికి గళంబులు యెండెనుజూడు శ్రీహరి 49

ఉ. చేటునుబుద్ధిపుట్టితె నశించినవంశము బాగులేనిచో
బాయనుగట్టికోయుడిక దంపతులిద్దరినొక్కమాటు యీ
కాయము లేలతిండితిని కష్టము నొందుచు క్రూరకర్మముల్
శేయుటతప్ప నీభజన శేయగు దుఃఖముచేత శ్రీహరి 50

ఉ. వినుమిక శాస్త్రకజ్ఞ వొకవెంకటరాయున కేను బుట్టితె
మనసునబెట్టు వత్సరము మారిసతోడనె యెంచివంశపా
లనమును శేయకుండుము కళత్రయుతంబుగయీశుగొల్వగా
తనయునిమిచ్చునీమనసు తెప్పదుసీకకకీర్తి శ్రీహరి 51

ఉ. మంటకునోర్వలేక నవమానఘవాక్యములాడినాను నీ
కొంటెతనంబుజూపకిక కొక్కలొసంగియు గీర్తి గొమ్ము

తుంటరినంచెరుంగుదువు తోయజనాభభవాద్యశుండు రే
మంటకు యేదిచెల్లదు దశగ్రదవ్యవంతరమైతె శ్రీహరి 52

ఉ. ఆశకు మేరలేదు మనకాహారిఖచ్చినకాయయొక్క టే
కాశను దానివల్లనిక కాసును కాయలనేకమంచు పే
రాశతొనుఃటిగాని యదెరాలిఫలించక విత్తనంబు కే
నాశనువచ్చునంచెరుగ నాకిదియెప్పటిప్రాతో. శ్రీహరి 53

ఉ. చింతననెట్టిదోయెరుగ చిన్నతనంబుననుండి సంతుకై
మంతనమెట్టిదోయెరుగ మానరసింహమె నూర్గురంచునే
సంతసమందియుంటి తమసాక్షిగ పుత్రునియింతవాంతరం
బెంతలొవచ్చియుంచె యిదియేతమన్యాయముకంటి శ్రీహరి 54

ఉ. మాతలిదండ్రులేమి తమమాన్యపుసామ్ము హరించనట్టిదు
ప్రాతలభించినట్లు నొకవార్తమనంబుగలంచెగాని నేచేతను
కంటజూడను స్పృశించను కాసాకనాడుయైనచే
జేతులజాప నాకొడుకు చేసినయప్పుదిగాదె శ్రీహరి 55

చ. వెతకియువేగుదీపముల వేగులవాండ్రు సుపుత్రుజంపునూ
బ్రతుకెటులెల్లవారు నడిప్రాయములో కడుపుత్రదుఃఖ సం
హ్వాతులకునోర్వలేము మముయంత్యజుడైననుగాంచడయ్యె నా
శ్రితజనపోషణుండెటుకె రెనొచిత్తమచూడు శ్రీహరి 56

చ. సుతుమొకనిచ్చిజంపెనని శోకమహానలమందు గ్రుంగుటల్
గతజలసేతుబంధనము గాని మరేమియు లేదు చిత్తమా
శ్రితజనపాలునింగొలువు చేకురుసర్వశుభంబు లెల్లెడం
గతియిక లేదునంతకును కర్తమరెవ్వడుగారు శ్రీహరి 57

శా. దేవాబ్రాహ్మణజాతివాడ నిను నర్థింగొల్వగాజొచ్చితిన్
నీవే నాథుడవంచునెంచతగునో నీకంటె వేరున్నదో

శేషాధర్మము లేవియుంనెరుగ నీచిత్తంబు నాభాగ్యము౯
దాపాడింబకుదారిజూపతగనా దౌర్భాగ్యుడం శ్రీహరి 58

శా. ఓహో కష్టము వెంటనంటినన నెట్లోర్వ్పు కాపాడక౯
యూహాపోహలు జేసి కష్టములమీ రూహించి బాపంగమీ
కాహాపుణ్యముగాదె లోకమున యీయభ్యాగతుం బ్రోచినం
స్నేహంబెంచియెగా కుచేలునికిసుశ్రీయిచ్చుటల్ శ్రీహరి 59

శా. నన్నుంబెంచినతండ్రివో ప్రభువవో నాపాలిదైవంబ మీ
రెన్నండిచ్చటికేగుదెంచెదరు మీయిక్కట్టుగం బాపగా
నన్యాయంబుగనష్టపెట్టకుసుమీ నాత్మంబవిలోకించరా
దన్నానేరములున్న నామనవికు మన్నించవా శ్రీహరి 60

శా. అన్నాహాయిగ నిద్రపట్టదిక నిన్నాశించుటంజేసి మా
బన్నంబేగతిబాయునో దెలుపరా బల్మారు ప్రార్థించెదం
మొన్నోనోములునోచి కన్నసుతుకై యెన్నాళ్ళు చింతించుచో
రన్నా నాకొకదారిజూప త్వరగా యత్నింపరా శ్రీహరి 61

ఉ. సన్నికకష్టపెట్టులె జనంబులు యేడ్చుటయుంచు చెప్పిరీ
వెన్నివిధంబులన్ సశివిమెత్తుక రావణుడేగ యేడ్చితో
తిన్నగజెప్పు [illegible] చచ్చినవారి కేడ్వకం
పన్నుగజెప్పవచ్చు పెరవారికి బుద్ధులు చేరి శ్రీహరి 62

ఉ. పోగలపోకలన్నియును పోతిని పాకముతప్పె నేటికిన్
కాగలకార్యముల్ జరిగె గల్గదుపోకడుజూచి బాధవగా
నాగతియేమిచేసెదవొ నమ్మితి యొక్కటి నెమ్మనంబునం
రోగము లేనివ్యాకుల స్వరూపము చింతయెద్దృంచు శ్రీహరి 63

ఉ. జాలనునిన్ను బేర్కొనగ శైశవమాదిగ జేసినట్టి నా
లీలలనెంచబోకిప్పుడు లెమ్ము [illegible] బుసెనంగ వేగమే

బాలనమూర్తివీవటుమ బల్కగవింటిని పెక్కుచోట్ల ముం
కేలమహానుభావ గయనేటికిజూపవుచేరి శ్రీహరి 64

ఉ. గోవులగాచునాగావటుని కూర్మివిధంబునదానవబృంద మిం
దీవరనాభ గాతువని దేవపదంబులు హృత్పదంబునం
భావనజేయుపాపములు బాయునటంచును నెల్లకాలమో
భావపురాధినాథ నినుప్రార్థనజేసెదగోరి శ్రీహరి 65

ఉ. వాతముపిత్తముంకఫము వాక్కునడ్డమువచ్చి నిల్చినం
నాతెలివెల్లతప్పనిలు నాలుగుప్రక్కలనేడ్చువారినే
జూతునునూర్ధ్వదృష్టి నినుజూతును వేడను నోటకంటనం
జాతనిరంతరాపదకు జన్మమెమూలముగ్రంచు శ్రీహరి 66

ఉ. జీవముబోవుచున్నతరి శ్రీహరియంచును నీదునామముం
భావమునందునెంచినను బాయునటండ్రు నశేషపాపముల్
గావుమటంచునంవరికి గల్గదుబుద్ధియు నట్టివేళకుం
బ్రోవుమటంచువేడవలె పుట్టినదాదిగనిన్ను శ్రీహరి 67

ఉ. స్థిరముగపుణ్యకార్యములు జేయనుశక్తియులేదునోపనా
దరముననివిప్రపుంగవుల దక్షిణలం దనియింపలేను సం
కరకలికాలసర్వజన కామ్యములెవ్వియు నివ్వలేను మీ
చరణయుగంబునేమరక సల్పెదభక్తినిబ్రోవు శ్రీహరి 68

చ. గగనముననంటియున్న గిరిగైకొనికేలను ద్రాల్చి లీలతో
మగువలబాలురంపశుల మందిరమందున నుండజేసిగం
యుగణితశక్తిబ్రోచితివి నందుననాశజనించి మ్రొక్కెదగా
తగిలినుతింపబాల్పడితి తప్పనెబ్రోవకనీకు శ్రీహరి 69

ఉ. పాలుమనీళ్లుకల్పినను పాలుహరించు మరాళరీతియా
వేళనుపుణ్యపాపములు వేరుగజేసిహరించు పాపముం

శ్రీహరి శతకము

13354